క్లుప్తంగా

దర్గాలో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి ప్రార్థనలు



ప్రార్థనలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి

నకిరేకల్ : సూర్యాపేట జిల్లాలోని అర్వపల్లి మండల కేంద్రంలో గల దర్గాను నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆయన వెంట మాజీ జెడ్పీటీసీ తలారి బలరాం, నాయకులు రాచకొండ శ్రవణ్, రాచకొండ వెంకన్నగౌడ్, గోర్ల వీరయ్యలు ఉన్నారు.

కానిస్టేబుల్ శంకర్ విక్రమ్‌కు ప్రశంసా పత్రం



డీజీపీ నుంచి ప్రశంసా పత్రం అందుకుంటున్న శంకర్ విక్రమ్ కుమార్

రామగిరి(నల్లగొండ): నల్లగొండకు చెందిన కానిస్టేబుల్ పి.శంకర్ విక్రమ్ కుమార్ ప్రశంసా పత్రంతోపాటు నగదు అందుకున్నారు. నేర పరిశోధన వేగవంతమైన దర్యాప్తు, సాంకేతిక పనితీరుతోపాటు ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు డీజీపీ డాక్టర్ జితేందర్ చేతుల చేతుల మీదుగా బుధవారం హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రశంసా పత్రంతోపాటు నగదు ప్రోత్సాహకాన్ని అందుకున్నారు. విక్రమ్ కుమార్ నల్లగొండ ఐటీ సెల్ సీసీ కెమెరా కంట్రోల్ రూమ్‌లో పని చేస్తున్నారు. కార్యక్రమంలో ఇంటెలిజెన్స్ ఏడీజీ శివధర్‌రెడ్డి, సీఐడీ డీజీ శిఖగోయల్, ఏడీజీ మహేష్‌భగవత్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు వసతులు కల్పించాలని వినతి

నకిరేకల్ : ఉపాధ్యాయులకు వృత్యంతర శిక్షణ కేంద్రాల్లో తగిన వసతులు కల్పించాలని కోరుతూ నకిరేకల్ జెడ్పీ హైస్కూల్‌లో బుధవారం డీటీఎఫ్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో శాలిగౌరారం ఎంఈఓ సైదులుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బి.వెంకటేషం, ఆయా మండలాల అధ్యక్ష కార్యదర్శులు పోతుల గోపాల్, జగతి, బి.సైదులు, యాదగిరి, డి.సైదులు, జనార్దన్ రెడ్డి, యాదయ్య, వినయ్ పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్ కిరణ్మయి

చండూరు : తహసీల్దార్‌గా కిరణ్మయి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. నాగర్‌కర్నూలు జిల్లా నుంచి ఆమె బదిలీపై చండూరుకు వచ్చారు. అనంతరం కార్యాలయ సిబ్బందితో సమావేశమయ్యారు. రెవెన్యూ సిబ్బంది ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని సూచించారు.

ముందస్తు అరెస్టు

మర్రిగూడ : వక్ఫ్‌చట్టానికి వ్యతిరేకంగా ముస్లింలను సంఘటితం చేయడానికి నల్లగొండ పట్టణానికి బుధవారం ఏఐఎంఐఎం అధ్యక్షుడు అసదుద్దీన్ ఓవైసీ రానున్నడంతో.. ఆయనను బీజేపీ నాయకులు అడ్డుకుంటారన్న సమాచారంతో పోలీసులు మండలంలోని బీజేపీ నాయకులను ముందస్తు అరెస్ట్ చేశారు. అరెస్టయిన వారిలో బీజేపీ మండల అధ్యక్షుడు పాత్లావత్ రాజేందర్‌నాయక్, పానుగోటి మహేష్ తదితరులు ఉన్నారు.

టీజీఆర్‌జేసీ ఎంట్రెన్స్‌లో 558వ ర్యాంక్



తనీమ్‌ఆలియా

నల్లగొండ : పట్టణంలోని రహమత్‌నగర్‌కు చెందిన తనీమ్‌ఆలియా టీజీఆర్‌జేసీ ఎంట్రెన్స్ పరీక్షలో రాష్ట్ర స్థాయిలో 558వ ర్యాంక్ సాధించింది. నిరుపేద కుటుంబానికి చెందిన తనీమ్‌ఆలియా నల్లగొండ పట్టణంలోని గొల్లగూడ ప్రభుత్వ హైస్కూల్‌లో చదివింది. నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్‌రెడ్డి.. తనీమ్ ఆలియాకు ఫోన్ చేసి అభినందించారని తనీబ్ ఆలియా తండ్రి అష్రాఫ్ తెలిపారు. తనీమ్ ఆలియా చదువులకు సహకారం అందిస్తానని ఎంపీ అన్నారని తెలిపారు.

ఉమ్మడి జిల్లాస్థాయి క్రీడా పోటీలు ప్రారంభం

నకిరేకల్ : జూన్ 1న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం జన్మదినం సందర్భంగా నకిరేకల్ మినీ స్టేడియంలో వేముల టోర్నమెంట్ పేరుతో నిర్వహిస్తున్న ఉమ్మడి జిల్లాస్థాయి క్రికెట్, వాలీబాల్, కబడ్డీ పోటీలను బుధవారం బీసీ ఫైనాన్స్ మాజీ చైర్మన్ పూజర్ల శంభయ్య ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చౌగోని రజితా శ్రీనివాస్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ నాగులంచ వెంకటేశ్వరరావు, కౌన్సిలర్లు గాజుల సుకన్యశ్రీనివాస్, రాచకొండ సునీల్, చౌగోని అఖిల లక్ష్మీనారాయణ, బానోతు వెంకన్న, గడ్డం స్వామి, యాసారం లక్ష్మీవెంకన్న, పోతుల సునీత రవీందర్, చౌగోని రాములమ్మ సైదులు, స్టేడియం అధ్యక్షుడు రాచకొండ శ్రీధర్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు ఏనుగు రఘుమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కాలనీలో వసతులు కరువు

- నిరుపయోగంగా మిషన్ భగీరథ ఓవర్‌హెడ్ ట్యాంకు
- పూడిపోయిన డ్రెయినేజీ
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు

కట్టంగూర్ : మండల కేంద్రం శివారులోని కురుమర్తి రోడ్డు వెంబడి ఉన్న ఇందిరమ్మ కాలనీలో మౌలిక వసతులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాలనీ ఏర్పడి 17 సంవత్సరాలు దాటినా నేటివరకు పూర్తిస్థాయిలో వసతులు కల్పించకపోవడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. డ్రెయినేజీలు అన్ని వీధుల్లో నిర్మించకపోవడంతో మురుగు నీరంతా వీధుల్లో ప్రవహించి పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా మారింది. కాలనీ మురుగు నీరంతా కురుమర్తి రోడ్డను ఆనుకుని ఉన్న డ్రెయినేజీలో వచ్చి చేరడంతో అక్కడ మురుగు నిల్వ ఉండి గడ్డి, జమ్మిచెట్లు విపరీతంగా పెరిగాయి. దీంతో ఆ ప్రాంతం అంతా దుర్వాసన వస్తోంది. పూర్తిస్థాయిలో సీసీ రోడ్లు, డ్రెయినేజీ కాలువలు ఏర్పాటు చేయాలని కాలనీ ప్రజలు కోరుతున్నారు.

పైప్‌లైన్ లీకేజీ కావడంతో..

ఇంటింటికీ శుద్ధ జలాలు అందించాలనే ఉద్దేశంతో గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం మిషన్ భగీరథ పథకాన్ని ప్రారంభించింది. అందులో భాగంగా కాలనీలో మూడు సంవత్సరాల క్రితం ఇంటింటికి పైపులైను ఏర్పాటు చేశారు. మూడేళ్ల క్రితం వారం రోజుల పాటు ఓవర్ హెడ్ ట్యాంకు ద్వారా ఇంటింటికీ నీరు సరఫరా చేశారు. అనంతరం పైప్‌లైన్ లీకేజీ కావడంతో నీటి సరఫరా నిలిపివేశారు. మిషన్ భగీరథ ట్యాంకును కాంట్రాక్టర్ నాణ్యతాలోపంతో నిర్మించడంతో ట్యాంకు అడుగు భాగంలో నీరు లీకేజీ కావడంతో ట్యాంకులోకి మంచినీటి సరఫరా నిలిపివేశారు. ఇంటింటికీ మంచి నీరు సరఫరా కాకపోవడంతో కాలనీలో ఏర్పాటు చేసిన మినీ కృష్ణాజలాల ట్యాంకు వద్ద నుంచి కాలనీ ప్రజలు మంచినీటిను తెచ్చుకుంటున్నారు. ఇందిరమ్మ కాలనీలో రెండు మినీ కృష్ణాజలాల ట్యాంకులు నిర్మించగా అందులో ఒకటి పైపులైన్ మరమ్మతులకు గురికావడంతో నీరు సరఫరా కాక నిరుపయోగంగా మారింది. మినీ ట్యాంకు ఒక్కటే పనిచేయడంతో కాలనీ ప్రజలరే మంచినీరు తెచ్చుకునేందుకు ఇబ్బందులు తప్పడం లేదు. ఓవర్ హెడ్ ట్యాంకుకు మరమ్మతులు చేపట్టి ఇంటింటికి మంచినీరు సరఫరా చేయాలని పలుమార్లు సంబంధిత అధికారులను అడిగినా ఎవరూ పట్టించుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



ఇందిరమ్మ కాలనీలో కురుమర్తి రోడ్డు వెంబడి డ్రెయినేజీలో పెరిగిన జమ్మిచెట్లు



నిరుపయోగంగా ఉన్న మిషన్ భగీరథ ఓవర్ హెడ్ ట్యాంకు

ఓవర్‌హెడ్ ట్యాంకుకు మరమ్మతులు చేపట్టాలి



ఇందిరమ్మ కాలనీలో మిషన్ భగీరథ ఓవర్ హెడ్ ట్యాంకు అడుగు భాగంలో నీరు లీకేజీ కారణంగా ట్యాంకు ప్రారంభించకుండానే మంచినీటి సరఫరా నిలిచిపోయింది. లక్షల రూపాయలు పెట్టి నిర్మించిన ఓవర్ హెడ్ ట్యాంకు నిరుపయోగంగా మారి శిథిలావస్థకు చేరుతోంది. ఇంటింటికీ వేసిన పైపులైనుతో ఉపయోగం లేకుండా పోయింది. రోడ్డు వెంబడి ఉన్న డ్రెయినేజీలో పూడిక తొలగించడంతో పాటు ఓవర్ హెడ్ ట్యాంకుకు మరమ్మతులు చేపట్టి ఇంటింటికీ మిషన్ భగీరథ నీరు సరఫరా చేయాలి.

–వంగూరి మణికంఠ, ఇందిరమ్మకాలనీ, కట్టంగూర్

ఉపాధి పనులు సక్రమంగా నిర్వహించాలి

- డీఆర్‌డీఓ శేఖర్‌రెడ్డి

కేతేపల్లి: గ్రామాల్లో ఉపాధి హామీ పనులను సక్రమంగా నిర్వహించాలని డీఆర్‌డీఓ శేఖర్‌రెడ్డి సిబ్బందిని ఆదేశించారు. బుధవారం కేతేపల్లి మండలంలోని కొండకిందిగూడెంలో జరుగుతున్న ఉపాధిహామీ పనులను ఆయన తనిఖీ చేశారు. కూలీలతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం స్థానికంగా వన నర్సరీలో పెంచుతున్న మొక్కలను పరిశీలించారు. ఈ సందర్భంగా శేఖర్ రెడ్డి మాట్లాడుతూ పనుల మంజూరు, కూలీల హాజరు, వేతన చెల్లింపులు పారదర్శకంగా ఉండాలన్నారు. దినసరి వేతనం రూ.307 వచ్చేవిధంగా కొలతలు తీసుకుని కూలీలతో పని చేయించాలని ఆదేశించారు. మొక్కలు నాటే నాటికి అన్ని గ్రామాల నర్సరీల్లో నిర్దేశించిన మేరకు మొక్కలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ఉపాధి హామీ పనులు పారదర్శకంగా జరిగేలా సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఆయన వెంట కేతేపల్లి ఎంపీడీఓ బి.శ్రీనివాసరావు, ఎంపీఓ నాగలక్ష్మి, ఏపీఓ సురేందర్ తదితరులు ఉన్నారు.



మొక్కలను పరిశీలిస్తున్న డీఆర్‌డీఓ శేఖర్‌రెడ్డి

నకిలీ విత్తనాలను అరికట్టడంలో విఫలం



మాట్లాడుతున్న గోలి మధుసూదన్‌రెడ్డి

నల్లగొండ టూటౌన్ : నకిలీ విత్తనాలను అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని బీజేపీ కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు గోలి మధుసూదన్‌రెడ్డి అన్నారు. బుధవారం నల్లగొండలోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యవసాయ శాఖ అధికారుల నిర్లక్ష్యం రైతులకు శాపంగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. అన్ని ప్రాంతాల్లోని విత్తన విక్రయ దుకాణాల్లో నిరంతర తనిఖీలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు రుణమాఫీ పూర్తి చేయలేదని, రూ.500 బోనస్ ఇస్తామని చెప్పి ప్రభుత్వం రైతులను మోసం చేసిందన్నారు. రైతు భరోసా డబ్బులు గత మూడు క్రాప్‌లకు ఇవ్వలేదని, ఇప్పుడు మూడు క్రాప్‌ల నగదు కలిపి ఒకేసారి రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశంలో పార్టీ నాయకులు మిర్యాల వెంకటేశం, గడ్డం మహేష్, పాశం శ్రీనివాస్‌రెడ్డి, బీపంగి జగ్జీవన్ తదితరులు పాల్గొన్నారు.

వధూవరులను ఆశీర్వదించిన కేటీఆర్



వధూవరులతో కేటీఆర్, జగదీశ్‌రెడ్డి, కంచర్ల భూపాల్‌రెడ్డి, గాదరి కిశోర్ తదితరులు

నల్లగొండ టూటౌన్ : పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో బుధవారం జరిగిన ఎస్సీ, ఎస్టీ కమిషన్ మెంబర్ జిల్లా శంకర్–శాన్విక సుచరిత వివాహానికి బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి గుంటకడ్ల జగదీష్‌రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అదేవిధంగా మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్‌రెడ్డి, రమావత్ రవీంద్రకుమార్, చిరుమర్తి లింగయ్య, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, గాదరి కిశోర్‌కుమార్, తిప్పన విజయసింహారెడ్డితోపాటు పలువురు బీఆర్‌ఎస్ నాయకులు వివాహ వేడుకలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు.

విద్యుత్ శాఖ అధికారుల ఫోన్ నంబర్లు మార్పు

నల్లగొండ : రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ అధికారుల ఫోన్ నంబర్లు మారాయి. ఏఈ నుంచి ఎస్‌ఈ వరకు అధికారుల నంబర్లు మారిపోయాయి.

ఎస్‌ఈ ఆపరేషన్ నల్లగొండ	8712469129
డీఈ టెక్నికల్ నల్లగొండ	8712469131
డీఈ ఆపరేషన్ నల్లగొండ	8712469169
ఏడీఈ ఆపరేషన్ మునుగోడు	8712469170
ఏడీఈ ఆపరేషన్ నల్లగొండ	8712469171
ఏడీఈ ఆపరేషన్ రూరల్	8712469172
ఏడీఈ నకిరేకల్	8712469173
ఏఈ నల్లగొండ టూటౌన్	8712469176
ఏఈ నల్లగొండ వన్ టౌన్	8712469177
ఏఈ మునుగోడు	8712469178
ఏఈ తిప్పర్తి	8712469179
ఏఈ రూరల్	8712469180
ఏఈ కనగల్	8712469181
ఏఈ చండూరు	8712469182
ఏఈ నార్కట్‌పల్లి	8712469183
ఏఈ నల్లగొండ -3	8712469185
ఏఈ గట్టుప్పల్	8712469186
ఏఈ నకరేకల్	8712469188
ఏఈ కట్టంగూర్	8712469189
ఏఈ శాలిగౌరారం	8712469190
ఏఈ కేతేపల్లి	8712469192
ఏఈ చిట్యాల	8712469193
ఏడీఈ నాంపల్లి	8712469461
ఏఈ నాంపల్లి	8712469462
ఏఈ మర్రిగూడ	8712469463

మాజీ ప్రధాని రాజీవ్ గాంధీకి ఘన నివాళి



నల్లగొండ : రాజీవ్ గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



మునుగోడు : రాజీవ్‌గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

నల్లగొండ : మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతిని బుధవారం నల్లగొండ పట్టణంలోని హైదరాబాద్ రోడ్డు వీటీ కాలనీలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ, డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాయక్ కాంగ్రెస్ పార్టీ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, మాజీ జెడ్పీటీసీ లక్ష్మయ్య పాల్గొన్నారు.

మునుగోడు: దివంగత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ దేశ అభివృద్ధికి చేసిన సేవలు మరువలేనివని చండూరు మార్కెట్ చైర్మన్ దోటి నారాయణ అన్నారు. బుధవారం రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మేకల ప్రమోద్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, మిర్యాల వెంకన్న, బూడిద లింగయ్య యాదవ్, పందుల భాస్కర్, పాలకూరి యాదయ్యగౌడ్, పాల్వాయి జితేందర్ రెడ్డి, సాగర్ల లింగస్వామి, హైమద్, జిట్టగోని యాదగిరి పాల్గొన్నారు.

చండూరు : మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా చండూరు పట్టణంలో ఆయన చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొరిమి ఓంకారం, పట్టణ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్‌గౌడ్, మార్కెట్ డైరెక్టర్లు భూతరాజు ఆంజనేయులు, తలారి నర్సింహ, నాయకులు కోడి శ్రీనివాసులు, నల్లగంటి మల్లేష్, కోడి గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల: మాజీ ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీ వర్ధంతిని చిట్యాలలో బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్ రెడ్డి, డీసీసీ కార్యదర్శి పోకల దేవదాసు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జడల చినమల్లయ్య, బెల్లి సత్తయ్య, వనమా వెంకటేశ్వర్లు, సాగర్ల గోవర్ధన్, దేశపాక రాజేష్, రెముడాల మధు, బొబ్బల రాంరెడ్డి, శేఖర్, క్రిష్ణ, పరమేష్ పాల్గొన్నారు.

మర్రిగూడ : రాజీవ్‌గాంధీ వర్ధంతిని మర్రిగూడ మండల కేంద్రంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బస్టాండ్ వద్ద రాజీవ్ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్‌యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్, నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెన్నమనేని రవీందర్ రావు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొడాల అల్వాల్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ వెంకటంపేట బాలయ్య, మాజీ సర్పంచ్‌లు పాల్గొన్నారు.

శాలిగౌరారం: రాజీవ్‌గాంధీ వర్ధంతిని మండల కేంద్రంలో బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కందాల సమరంరెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ చామల మహేందర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొల్లికొండ గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఎరువులు, విత్తనాల దుకాణాల తనిఖీ

కేతేపల్లి: ఫర్టిలైజర్ దుకాణాల యజమానులు రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలను మాత్రమే విక్రయించాలని కేతేపల్లి ఏఓ బి.పురుషోత్తం సూచించారు. కేతేపల్లిలోని ఎరువులు, విత్తనాల దుకాణాలను బుధవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణాల్లో నిల్వ ఉన్న ఎరువులు, విత్తనాల నిల్వలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఎరువులు, విత్తనాలను ప్రభుత్వం నిర్ణయించిన ఎమ్మార్పీకే విక్రయించాలని ఆదేశించారు. అనంతరం మండలంలోని కొర్లపహాడ్ గ్రామంలో రైతులకు విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రతలపై అవగాహన కల్పించారు. వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన డీలర్ల దగ్గర మాత్రమే పత్తి విత్తనాలు కొనుగోలు చేయాలని రైతులకు సూచించారు. ఏఓ వెంట ఈఏఓ నాగరాజు ఉన్నారు.

సబ్సిడీపై జీలుగ విత్తనాలు

నకిరేకల్ : రైతులకు సబ్సిడీపై జీలుగ విత్తనాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని నకిరేకల్ వ్యవసాయ డివిజన్ ఇన్‌చార్జ్ సహాయ సంచాలకుడు ఎండీ జానిమియా తెలిపారు. నకిరేకల్ పీఏసీఎస్‌లోని విత్తనాల స్టాక్‌ను బుధవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. జీలుగ విత్తనాలు 50 శాతం సబ్సిడీపై ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. 30 కేజీల బ్యాగ్ ధర రూ.4275 కాగా 50 శాతం సబ్సిడీ పోను రూ.2137.50 కు అందజేస్తామన్నారు.

ప్రభుత్వ పథకాలు అర్హులకు అందించాలి

- ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

మర్రిగూడ : ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ యువ వికాసం పథకాలను అర్హులకు అందించాలని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన మండల కౌన్సిల్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎస్ఎల్‌బీసీ పథకం, శివన్నగూడ రిజర్వాయర్ నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేస్తే సాగు, తాగునీటి సమస్యకు పరిష్కారం లభిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి కారణంగానే జవాన్లు మృతిచెందారని ఆరోపించారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి ఈదుల భిక్షంరెడ్డి, సహాయ కార్యదర్శి బూడిద సురేష్, ఎరుకల యాదయ్య, కొన్రెడ్డి గిరి, నిరంజన్, ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి మహేందర్ పాల్గొన్నారు.

ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్సీ

మునుగోడు: మండలంలోని పులిపలుపుల గ్రామంలో గల శ్రీ ప్రసన్నాంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవంలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా సత్యంను పలువురు శాలువాలతో సన్మానించారు. వేడుకల్లో మాజీ జెడ్పీటీసీ ముంగి చంద్రకళ, ఆలయ చైర్మన్ ముంగి ధనంజయ్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బొల్గూరి నర్సింహ, కాగితం వెంకన్న, కొంపల్లి రాములు, సింగం యాదయ్య, పందుల యాదయ్య, సైదులు, జనగాం శంకరయ్య, నర్సింహ, భూపాల్, భిక్షపతి, ఆచారి పాల్గొన్నారు.



మునుగోడు: ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

పెదగాని యాదయ్యకు నివాళి

గట్టుప్పల్ : మండల కేంద్రానికి చెందిన సీపీఐ సీనియర్ నాయకుడు పెదగాని యాదయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. బుధవారం యాదయ్య కుటుంబాన్ని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం పరామర్శించి, యాదయ్య చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పెదగాని శంకరమ్మ, రామకృష్ణ, రాపర్తి సంతోష్ , రేలగడ్డ యాదగిరి సతీష్,, దనమ్మ, రణదీవే, సీపీఐ మండల కార్యదర్శి భీమనపల్లి రమేష్ పాల్గొన్నారు.

లక్ష్యాలను ఎంచుకోవాలి




మాట్లాడుతున్న సినీ నిర్మాత బెల్లి జనార్దన్

నకిరేకల్ : పాఠశాల స్థాయిలోనే విద్యార్థులు జీవిత లక్ష్యాన్ని ఎంచుకోవాలని ప్రముఖ మోటివేషనల్ స్పీకర్, మాజీ సైనికాధికారి, సినీ నిర్మాత బెల్లి జనార్దన్‌యాదవ్ సూచించారు. నకిరేకల్ మండలం చందంపల్లి గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో కొనసాగుతున్న సమ్మర్ క్యాంప్‌ను బుధవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చిన్నప్పుడు తన లక్ష్యాన్ని ఎంచుకోవడం ద్వారా తాను ఈ స్థాయికి ఎదిగానని అన్నారు. అనంతరం శిబిరం నిర్వహణ, పాఠశాల అభివృద్ధికి కోసం రూ.10వేల విరాళం అందజేశారు. కార్యక్రమంలో ఎంఈఓ మేకల నాగయ్య, పాఠశాల హెచ్‌ఎం కనుకుంట్ల నవీన్‌రెడ్డి, మాజీ సైనికాధికారి సంగ హరికృష్ణ, ఉపాధ్యాయులు వేదాంతం ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

31న రజతోత్సవాలు

నకిరేకల్ : ఈ నెల 31న హైదరాబాద్‌లో జరగబోయే తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం 25 వసంతాల సంబురాలు, సంఘం రజతోత్సవాలను జయప్రదం చేయాలని సంఘం జిల్లా అధ్యక్షుడు గుండగోని జయ శంకర్‌గౌడ్ కోరారు. నకిరేకల్‌లోని ఓ ఫంక్షన్ హాల్‌లో బుధవారం జరిగిన టీయూడబ్ల్యూజే నియోజకవర్గ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని ప్రచార వాల్ పోస్టర్‌ను విడుదల చేసి మాట్లాడారు. సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు కొమ్ము యాదగిరి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్షుడు గురుపాదం, రాష్ట్ర కమిటీ సభ్యుడు మట్టయ్య, జిల్లా కార్యదర్శులు వీరస్వామి, వడ్లకొండ రామసాయిలు, సంఘం ప్రతినిధులు కొల్లు నరేష్, శంకర్, రమేష్, డేగటి శ్రీను, వంటిపాక అంబేద్కర్, మూడ వేణు, సైదులు, శేషు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న టీయూడబ్ల్యూజే నాయకులు

బోధనా నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలి

చిట్యాల: ఉపాధ్యాయులు బోధన, వృత్తి నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని, విద్యార్థులకు బోధన అభ్యసన కార్యక్రమాలు నిర్వహించాలని డైట్ కాలేజీ ప్రిన్సిపాల్ నరసింహ పేర్కొన్నారు. చిట్యాలలో ఎంఈఓ కార్యాలయంలో మండలంలోని ప్రభుత్వ ప్రధానోపాధ్యాయులకు నిర్వహిస్తున్న ఐదు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయులు తాము బోధించే సబ్జెక్టులో కనీస సామర్థ్యాలను సాధించే విధంగా కృషి చేయాలన్నారు. ప్రతి విద్యార్థి విద్యా ప్రమాణాలు, అభ్యాసన సామర్థ్యాలను సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ పానుగోతు సైదానాయక్, రిసోర్స్ పర్సన్స్ కరుణాకర్, అశోక్‌రెడ్డి, అంజయ్య, రెహనా కౌసర్, కిరణ్‌కుమార్, విజయ్, కృష్ణ పాల్గొన్నారు.



శిక్షణ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ప్రిన్సిపాల్ నరసింహ

పలువురికి సంతాపం

రామగిరి(నల్లగొండ): అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం జాతీయ అడ్వైజర్స్ కమిటీ మెంబర్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షవర్గ సభ్యుడు, సీపీఐఎం నాయకుడు రఘుపాల్ మృతికి శాంతి సంఘీభావ సంఘం నల్లగొండ జిల్లా సమితి తరఫున సంతాపం ప్రకటించారు. రఘుపాల్ మరణం శాంతి ఉద్యమానికి తీరని లోటని శాంతి సంఘం జిల్లా అధ్యక్షుడు కట్ట వెంకటరెడ్డి, ప్రముఖ న్యాయవాది అనంతుల శంకరయ్య, జిల్లా యాదయ్య అన్నారు.

కొండి రాంరెడ్డికి ..

నకిరేకల్ : సీపీఐఎంఎల్ నేత కొండి రాంరెడ్డి 29వ వర్ధంతిని స్మారక కమిటీ ఆధ్వర్యంలో బుధవారం నకిరేకల్‌లో జరుపుకున్నారు. ఈ సందర్భంగా రాంరెడ్డి స్మారక స్థూపం వద్ద పార్టీ నేతలు నివాళులర్పించారు. కార్యక్రమంలో రైతాంగా వేదిక రాష్ట్ర నాయకుడు గూడురు జానకి రాంరెడ్డి, డాక్టర్ చెరుకు సుధాకర్, స్మారక కమిటీ అధ్యక్షుడు రాజలింగం, బయ్యరాజు, ముసుగు శ్రీనివాస్‌రెడ్డి, యోగానందం, యానాల లింగారెడ్డి, జాన్‌రెడ్డి, శిష్పాల్‌రెడ్డి, యాదగిరి, అనంతరెడ్డి, సయ్యద్ లతీఫ్, కాశీరాం, భిక్షంరెడ్డి, సునీతక్క, ముజీబ్‌నాయక్, సాదుల నర్సయ్య, గిరి బాలయ్య తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా కొండి రాంరెడ్డి వర్ధంతిని నకిరేకల్‌లో వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు. బీసీపీ జిల్లా నేత బొల్లికొండ లింగయ్య, స్మారక కమిటీ కో కన్వీనర్ అక్కెనపల్లి శ్రీరాములు, బీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాజుల శ్రీనివాస్, మానవ హక్కుల వేదిక జిల్లా కన్వీనర్ అక్కెనపల్లి వీరస్వామి, గద్దపాటి సురేందర్, సైదులు, వీరబోయిన లింగయ్య, పోరెండ్ల సైదులు, కారింగుల యాదగిరి భిక్షంరెడ్డి పాల్గొన్నారు.

వనం యాదయ్యకు ..

గట్టుప్పల్ : ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకుడు వనం యాదయ్య ఇటీవ మృతి చెందాడు. బుధవారం గట్టుప్పల్ మండల పరిధిలోని వెల్మకన్నె గ్రామంలో జరిగిన సంస్మరణ సభలో సీపీఐ (ఎంఎల్) ఎన్‌డీ ఆర్ రాష్ట్ర కార్యదర్శి మేక రాంరెడ్డి పాల్గొని యాదయ్యకు నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి కోమటిరెడ్డి అనంతరెడ్డి, పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు పంగ రవి, బాలం యాదయ్య, గడ్డం నరసింహ, అంజయ్య, వరలక్ష్మి, అబ్బయ్య, మల్లేష్, బాలమల్లేష్, చంద్రయ్య, నాగరాజు, రాములు, యాదయ్య, సత్తయ్య, పుల్లయ్య, సూర్యం పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుడికి..

శాలిగౌరారం: తక్కెళ్లపహాడ్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అబ్బగోని సైదులు(70) అనారోగ్యంతో బుధవారం మృతిచెందాడు. సైదులు మృతదేహాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కందాల సమరంరెడ్డి సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు.

'ముదిరాజ్' అధ్యక్షుడిగా కొండల్

మర్రిగూడ : తెలంగాణ ముదిరాజ్‌ల చైతన్య వేదిక ఎస్ఎంఆర్ యువసేన నియోజకవర్గ అధ్యక్షుడిగా మండలంలోని రాజాపేటతండాకు చెందిన జింకల కొండల్‌ఎన్నికయ్యారు. సంఘం రాష్ట్ర నాయకుడు నీలం మధు చేతులమీదుగా బుధవా రం చౌటుప్పల్‌లో నియామకపత్రం అందుకున్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిక



పార్టీలోకి ఆహ్వానిస్తున్న గుమ్ముల మోహన్‌రెడ్డి

నల్లగొండ : పట్టణంలోని 3వ వార్డుకు చెందిన పలువురు బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు బుధవారం నల్లగొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో నకిరేకంటి అశోక్, రాయి నగేష్, పెద్ది శివ, గోలి సైదులు, నకిరేకంటి సాగర్, నర్సింగ్ రవి తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, మాజీ జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గాలి నాగరాజు, కాంగ్రెస్ పార్టీ శేషమ్మగూడెం అధ్యక్షుడు దూడ లింగయ్య, అక్బర్ పాల్గొన్నారు.